# నవనాయకుల ఫలితాలు

## భవిష్య భారతం - 2025 - 26



**రాజు - రవి:** రాజ్యాధిపత్యం రవికి రావడం మంచిదే. సకాలంలో వర్షాలు కురుస్తాయి. వ్యవసాయం బాగుంటుంది. అధికార, రాజకీయ వర్గం ప్రజా సేవపట్ల నామమాత్రపు శ్రద్ధ చూపుతాయి. ప్రభుత్వంలో ఉన్న వారికి ఉన్నత పదవి, అధికారం ఏర్పడుతుంది. ప్రజలను దోపిడి చేసేవాళ్ళు మేధావులుగా, గొప్పవాళ్ళుగా, ధనవంతులుగా చలామణి అవుతారు. ఆత్మీయుల, ప్రేమాభిమానాలను, సహకారాన్ని కూడా డబ్బుతోనే కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మేమే గొప్ప మాకే అంతా తెలుసు ఇంకొకరు చెప్పాల్సిన పనిలేదు. అనే ధోరణి అన్ని రంగాలలో విస్తరిస్తుంది. హిందువులలో ఆధ్యాత్మిక, ఐక్యత క్రమేపీ పెరుగుతుంది. పురాతన దేవాలయాలు ఆదరణకు నోచుకుంటాయి. ప్రేమ వివాహాలు, మత మార్పిడిలు అలాగే విడాకులు తీసుకునేవారి సంఖ్య కూడా అధికమవుతుంది. ఒక వర్గం మీద ఇంకొక వర్గం వారి ఆధిపత్య పోరు పెరుగుతుంది. ప్రజలపై పన్నుల భారం పెనుసంకటంగా మారుతుంది. కొన్ని చోట్ల ప్రకృతి బీభత్సాలు జరుగుతాయి.



**మంత్రి - చంద్రుడు:** చతుష్షష్టి కళాకోవిదుడైన చంద్రునికి మంత్రిత్వం రావడం అనేది మంచిది. కళాసంబంధమైన ప్రదర్శనలు, విమర్శలకు లోనవుతాయి. ప్రముఖుల వ్యక్తిగత జీవిత రహస్యాలు ప్రజలకు తెలుస్తాయి. ఉన్నత స్థానాలలో ఉన్నవారు వ్యక్తిగతంగా మనస్తాపానికి లోనవుతారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావాలు మరింతగా పెరుగుతాయి. ఏదో ఒక ప్రయోజనం లేనిదే ఏ పని ఎవ్వరూ చేయరు. తాత్కాలిక సుఖాలకోసమే ప్రయత్నిస్తారు. కానీ శాశ్వత వ్యవహారాలపై పట్టుదల ఉండదు. సాంస్కృతిక రంగాలు, కళారంగాలు ఊపిరి పోసుకుంటాయి. ప్రతీది వ్యాపారం అవుతుంది. వ్యాపారానికి అతీతం కానిదేది లేదు. అన్నట్లుగా సమాజం తయారవుతుంది. ప్రజలలో అత్యాశ మొదలవుతుంది. సాంకేతిక విద్యకు, ప్రాథమిక విద్యకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం లభిస్తుంది. మత్స్య, పౌల్ట్రీ రంగం అభివృద్ధితో పాటు పాల ఉత్పత్తుల రంగానికి అభివృద్ధి బాగుంటుంది. బంగారము, వెండి సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష. బంగారం, వెండి ఈ సంవత్సరం భారీగా ధరలు పెరుగుతాయి. గిల్టు నగలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పాలకులకు, ప్రజలకు మధ్య మనస్పర్ధలు ఏర్పడతాయి.



**సేనాధిపతి - రవి :** క్షత్రియ గ్రహమైన రవికి సేనాధిపత్యం రావడం మంచిది. సమర్థులైన అధికారులకు అండదండలు లభిస్తాయి. రాజ్యాధిపత్యం, సేనాధిపత్యం రవికి రావడం వలన నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉండదు. ప్రజల రక్షణకు ఇది మంచి సంకేతం. మన దేశ రక్షణా వ్యవస్థ బలంగా, అత్యంత శక్తి వంతంగా తయారవుతుంది. మన దేశాన్ని తక్కువగా అంచనా వేసిన వారికి మన రక్షణా వ్యవస్థ సమాధానం చెప్పి తీరుతుంది. స్నేహాలు, బంధుత్వాలు, పరిచయాలు ఇతరత్రా అనుబంధాలన్నీ గాలికి కొట్టుకుపోతాయి. మనుషులకు మధ్య ఆర్థిక సంబంధాలు తప్పా ఇతరత్రా సంబంధాలు లేవని గ్రహిస్తారు. ప్రభుత్వ అధికారులకు రావాల్సిన బెనిఫిట్స్ రాకుండా అడ్డుపడే వారుంటారు. దాదాపు అన్ని రంగాలలో ఉత్సాహకరమైన వాతావరణం నెలకుంటుంది.



**సస్యాధిపతి - గురువు :** బ్రహ్మణ గ్రహమైన బృహస్పతికి సస్యాధిపత్యం రావడం మంచిది. తుఫానుల (వర్షాభావం ఎక్కువ) వల్ల ఈ సంవత్సరం పంట దిగుబడి బాగుంటుంది. రైతులకు కొంత వరకు ఆశాజనకంగా ఉంటుంది. రైతులకు ప్రభుత్వ పరమైన రాయితీలు లభిస్తాయి. నిత్యవసర ధరలు అధిక ధరను కలిగి ఉంటాయి. బంగారం, వెండి, ఖనిజ సంపద అధిక ధర పలుకుతాయి. పసుపు, మొక్కజొన్న, కందిపప్పు మరియు అపరాలు పంటవేసే రైతులకు అనుకూల

Mulugu.com శ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ సిద్ధాంతి గారి అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి - 90141 26121 / 84669 32224

For Weekly and Daily Rasiphalalu Please YouTube SUBSCRIBE to https://www.youtube.com/muluguastro

కాలం. రక్త సంబంధాలు, బంధుత్వాలు, ప్రేమలు, స్నేహాలు అనే బంధాలు డబ్బు ముందర వెలవెల బోతాయి. ధనం మూలం ఇదం జగత్ అనే నానుడి రుజువు చేస్తూ అన్నింటికీ ధనమే ముఖ్యమని మరోసారి రుజువవుతుంది.



**ఆర్ద్రాధిపతి - రవి :** పంటలు బాగా పండుతాయి. అంతరిక్ష ప్రయాణాలలో ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. అనేక సమస్యలు నీటి వివాదాలతో ముడిపడి ఉంటాయి. మద్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి నిత్యవసర సరుకులుగా మారిపోయి చెలామణి అవుతాయి. గ్రామాలకు, గల్లీలకు వ్యాప్తిచెంది ప్రజలకు అందు బాటులో ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా అగ్ని ప్రమాదాలు అధికమ వుతాయి. ఎత్తైన ప్రదేశాల్లో అధికంగా భూ ప్రకంపనలు సంభవిస్తాయి. ఉద్యోగం కన్నా వ్యాపారం మీద శ్రద్ధ చూపేవారు అధికమవుతారు. ఎవ్వరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడుతుంది. స్త్రీల పట్ల నిరంకుశవాదం ఏర్పడుతుంది.



**మేఘాధిపతి - రవి :** మేఘాధిపత్యం రవికి వచ్చిన కారణం చేత వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తాయి. రెండు సార్లు ఎండాకాలం అన్నట్లుగా ఉంటుంది. అకాల వర్షాల వలన పంటల నష్టం సంభవిస్తుంది. మోసపూరితమైన ప్రకటనలు వలన రైతులు మోసపోతారు. కొన్ని ప్రదేశాలలో పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు రానటువంటి పరిస్థితులు ఏర్పడుతాయి. అధికారుల భరోసాలు నీటి మీద రాతలు, మూటలుగానే మిగిలిపోతాయి. వర్షపాతం రికార్డు స్థాయిలో నమోదు అయినా సామాన్య ప్రజలకు సరైన సమయంలో నీటి కొరత ఏర్పడుతుంది. పురాతన కట్టడాలకు ముప్పు ఏర్పడుతుంది. ఈదురు గాలులు, వడగాల్పులు సంభవిస్తాయి. వాయు కాలుష్యం అధికంగా పెరిగిపోతుంది. ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి ఆదరణ లభిస్తుంది.

**రసాధిపతి - శని :** రసాధిపతి శని అయినందు వలన ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన ధర, సరైన సమయంలో లభించకపోవచ్చు. పంట నూనెలు అధిక ధర కలిగి ఉంటాయి. స్టీల్ అధిక ధర కలిగి ఉంటుంది. రియల్ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ రంగాలలో ఉన్నవారికి అధిక శ్రమ ఉంటుంది. ఇల్లు కొనాలనుకునే వారికి కల కలగానే ఉంటుంది. జీవితంలో ఋణాలు చేయడం సర్వ సాధారణ విషయంగా మారుతుంది. బ్యాంకులు ప్రజల ఆర్థిక ప్రయోజనాలకు గండి కొడతాయి. కోర్టు తీర్పులు కొంత మంది ప్రముఖులకు పెనుసంకటంగా మారుతాయి. పండ్లు, పువ్వులు, తీపి వస్తువులు, ఇనుము, మద్యం అధికధర కలిగి ఉంటాయి. విదేశాలకు వెళ్ళాలనేకోరిక అన్ని హద్దులను దాటిపోతుంది.



**ధాన్యాధిపతి - కుజుడు :** రాజ్యాధిపత్యం వచ్చిన రవితో మిత్రత్వం కలిగిన గ్రహం. నియంత్రణకు లోబడే గ్రహం కాదు. వైద్య శాస్త్రంలో నూతన అవిష్కరణలు వస్తాయి. రక్షణ దళానికి కొంత వరకు గడ్డు కాలం. రక్షణ శాఖలో కఠిన చట్టాలు అమలులోకి వస్తాయి. ఉల్లి, క్యారెట్, బీట్‌రూట్, మిర్చి, ధనియాలు, మిరియాలు అధిక ధరలు కలిగి ఉంటాయి. యువత మత్తు పదార్థాలకు బానిసఅవుతారు. యువత సంఘ విద్వేషాలకు ఆకర్షితులవుతారు. కలుషిత ఆహారాల పట్ల జాగ్రత్త వహించాలి. చిన్న పిల్లలు ఆహార విషయంలో అధిక శ్రద్ధలు అవసరం అవుతాయి.



**నీరసాధిపతి - బుధుడు :** దేశకాలమాన పరిస్థితుల వలన యువతరం విలాసవంతమైన జీవితానికి అలవాటు పడతారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, కమ్యూనికేషన్ వ్యవస్థ బలపడుతుంది. మన దేశానికి, పొరుగు దేశాలకు మధ్య విదేశీ రాయబార సంబంధాలు బలపడ తాయి. యువతి యువకులకు మేధాశక్తి ఉన్నా మంచి అవకాశాలు లభించినా వారు వాటిని సద్వినియోగం చేసుకోలేరు. స్త్రీ, పురుష బేధం లేకుండా ఎక్కువ మంది విలాసవంతమైన జీవితానికి అలవాటు పడతారు. ప్రజలలో జీర్ణశక్తి ఇమ్యూనిటీ పవర్ తగ్గుతుంది. న్యాయవ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.



**శ్రీ కొడుకుల సోమేశ్వర శర్మ గారిని కలిసి మీ జాతక విశేషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 90141 26121, 84669 32224**